ఆం

# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

''ఈ దొరసాని ఇంకా పన్లోకి రాలేదు. వేగంగా రమ్మని ఎన్నిసార్లు చెప్పినా వినిపించు కోదు మహాతల్లి. ఇప్పుడు చచ్చినట్లుగా ఈ గిన్నెలన్నీ తోముకోవాలి. పోనీ తోముకో కుండా వదిలేద్దామా అంటే ఆవిడగారెన్ని గంటలకొస్తుందో తెలీదు. వస్తుందన్న గ్యారంటీ కూడాలేదు.

ఏమండోయ్! నాకు చచ్చేంత పని వుంది. ఆ బాబిగాడింకా లేవలేదు. వెధవకి నాలుగు తగిలించి నిద్ర లేపండి. మీకేం మహరాజులా తయ్యారై స్కూటరెక్కుతారు. నాకలా కుదరదుకదా. మీ ఇద్దరికీ అన్నీ అమర్చేసరికి నా తలప్రాణం తోకకొస్తుంది. చీర కూడా పొందిగ్గా కట్టుకోనీయకుండా ఆఫీస్ టైమైపోతోంది, త్వరగా రమ్మని ప్రాణం తీస్తారు. ఎంత ఉద్యోగం చేస్తున్నా ఆడదానికి తప్పుతుందా ఇంటి చాకిరీ చేయడం? హూ...'' ఇలా మధ్యమధ్యలో మూలుగులు, సాధింపులతో ప్రవాహంలా సాగిపోతోంది నా శ్రీమతి సువర్ణ వాగ్ధోరణి.

ముందు గదిలో కూర్చుని పేపరు చదువుతున్న నాకు ఇదేమీ పెద్ద విషయంలా అనిపించడంలేదు. రోజూ ఉండే భాగోతానికి కొత్తేముంది?


పేపరు ముడిచి టీపాయ్‌మీద పడేసి బాబిగాడి మంచం దగ్గరికి నడిచాను.

''అబ్బ వుండు డాడీ! కాస్సేపు పడుకోనీ'' అన్నాడు బాబిగాడు మరింతగా ముడుచుకుంటూ.

''నా బంగారం లేవరా! స్కూల్ టైమైపోతోంది. అవతల మమ్మీ శివతాండవం చేస్తోంది. నా తండ్రి లేమ్మా'' ముద్దులాడుతూనే వాడిని రెండు రెక్కలూ పట్టి లేపదీసి కూర్చోబెట్టాను. బద్ధకంగా ఒళ్ళు విరుచుకున్నాడు వాడు.

## కల్తీలేని ప్రేమ

**– కె. కె. భాగ్యశ్రీ**





## కుర్చీ

''ఎక్కడిదిరా ఈ కుర్చీ? కొత్తగా వుంది. ఎక్కడ కొన్నావేమిటి?'' అడిగాడు అప్పారావు.

''మొన్నొక ఉద్యోగానికి ఇంటర్వ్యూ కెళ్ళాను. 'టేక్ యువర్ సీట్' అన్నారు. అంతే... వెంటనే తీసుకొచ్చేశాను!'' చెప్పాడు బాబూరావు.

-శ్రీనివాస్ వల్లాల (నారాయణఖేడ్)

## ఎవరు గొప్ప?

''రామూ! అమ్మ గొప్పదా, టీచరు గొప్పవాడా?'' మాస్టారు అడిగాడు.

''మాస్టారే గొప్పవారు సార్! తల్లి ఒక పిల్లవాణ్ణి మాత్రమే నిద్రపుచ్చుతుంది. టీచర్ ఒకేసారి నలభై మంది పిల్లల్ను నిద్రపుచ్చుతాడు!'' చెప్పాడు రామూ.

## ఉపన్యాసం

ఉరిశిక్ష విధించబడిన ఇరువురు ఖైదీలను, ఆ శిక్ష అమలు చెయ్యడానికి తీసుకువెళ్లి, వారి చివరి కోరిక అడిగారు.

ఒక ఖైదీ, ''నన్ను ఉరి తియ్యడానికి ముందు ఒక ఉపన్యాసం ఇవ్వాలనుకుంటున్నాను'' అన్నాడు.

వెంటనే రెండవ ఖైదీ, ''ఇతను ఉపన్యాసం ఇవ్వడానికి ముందే నన్ను ఉరితియ్యండి! పరమ బోరుకొట్టే ఇతని ఉపన్యాసం నేను వినలేను!'' చెప్పాడు.


-మంగిన విష్ణుమూర్తి (ఆకివీడు)

## యుద్ధం

''ఒరేయ్ రాజేష్! యుద్ధాలవల్ల నష్టాలేంట్రా'' మాస్టారు ప్రశ్నించారు. ''గిన్నెలు, చెంబులు సొట్టలు పడిపోతాయి. గాజు అద్దాలు, ఫ్లవర్‌వేజ్‌లు పగిలిపోతాయి మాస్టారూ!'' ''ఏంట్రా ఇవన్నీ!''

''మా ఇంట్లో మా మమ్మీ, డాడీ యుద్ధం చేసినప్పుడు మేం నష్టపోయేది ఇవే సార్!''

- దేవకొండ జ్యోత్స్నసురేష్ ( కర్నూలు)




బాబి మాకు ఏకైక సంతానం కావడం వలన వాడంటే నాకు చచ్చేంత ముద్దు. పని తొందర నుండి సువర్ణ అప్పుడప్పుడూ వాడిని కేకలేస్తుంది కానీ నేనస్సలు ఏమీ అనను. పెరట్లోకి తీసుకువచ్చి వాడికి బ్రష్‌మీద పేస్టు వేసిచ్చి కూర్చోబెట్టాను.

సువర్ణ గిన్నెలన్నీ తోముకుంటోంది మధ్యమధ్యన పనిమనిషి రంగమ్మని యథాశక్తి తిట్టుకుంటూ.

ఇంతలో ఇంటిప్రక్కనున్న సందులోంచి పెరట్లోకి వచ్చింది రంగమ్మ. ఆమెను చూడగానే ఇంతెత్తున ఎగిరిపడింది శ్రీమతి.

''ఇప్పటికి వేళయ్యిందా మహరాణిగారికి. నీ మట్టుకు నువ్వొస్తే నాకెలా వీలవుతుంది? నువ్వొచ్చేసరికి ఆలస్యం అవుతోందని చీకటినే లేచి గుమ్మం కడుక్కుంటూనే ఉన్నాను ఆసరికే. ప్రక్కింటివాళ్ళ పనిమనిషి చూడు అయిదు కొట్టేసరికి ఠంచనుగా వస్తుంది. నిన్ను మానిపించేద్దామనుకుంటే నువ్వేమో నన్ను వదిలిపెట్టవు. సరిసరి. గిన్నెలన్నీ తోమేశాను. కడిగిపెట్టు'' అంది సువర్ణ చిరాగ్గా మొహంపెట్టి.

''రేతిరి నిద్దరనేదమ్మా. అందుకే తెల్లారి నెగిసేసరికి ఆలీసమయిపోనాది'' సణుగుతూ చెప్పింది రంగమ్మ.

''ఏం రాత్రి అన్నం తినలేదా? నీకిది మామూలేకదా. నెలలో వారంరోజులు ఇలాగే చేస్తుంటావు. అన్నంలోకి నంచుకుందుకు ఏమీలేకపోతే ముద్ద దిగదు నీకు. అస్తమానం ఆవకాయనీ, పచ్చళ్ళనీ ఏదో ఒకటి ఇస్తుంటాను. అన్నం తినడం మానేస్తే ఆ రోజు నిద్ర పట్టి చావదు నీకు అదేం చిత్రమోగానీ! పోనీ సాయంత్రం నా వంటయ్యేవరకు ఉండమంటే ఉండవుకదా ఏ కూరో నారో ఇద్దామంటే'' అంది సువర్ణ జాలిగా.

''ఎట్టాగమ్మా. నీకటిపడితే నాకు కల్లు కనబడవు. అందుకే బేగొచ్చేసి పని నేసుకుని పోతన్నాను'' అంది రంగమ్మ.

''సర్లే. నీతో బాతాఖానీ వేసుకుంటే పుణ్యకాలం కాస్తా గడిచిపోతుంది. వేగం పనులు పూర్తి చేసే. టిఫిన్ పెడతాను'' సువర్ణ టిఫిన్ చేసే ప్రయత్నంలో పడుతూ అంది.

రంగమ్మ గబగబ గిన్నెలన్నింటినీ కడిగి అరుగుమీద బోర్లించింది. చీపురు పుచ్చుకుని గదులు, పెరడు అన్నీ చకచకా తుడిచేసింది. రంగమ్మకి అరవై ఏళ్ళుంటాయి. ఇంకా ఇప్పటికీ పనిపాటలు చేస్తున్న శరీరం కాబట్టి దృఢంగానే వుంటుంది. కానీ సాయంత్రం అయ్యేసరికి కళ్ళు కనబడవు. ఈమధ్యే విని కిడి శక్తి కూడా తగ్గిన ట్టుంది. అందుకే సువర్ణ గట్టిగా మాట్లాడితేగానీ వినబడదు.

చీకటిపడితే చూపు ఆననందున నేనూ, సువర్ణ ఆఫీసు నుండి వచ్చేసరికి ప్రక్కింటి వాళ్ళని తాళం అడిగి పనులన్నీ పూర్తి చేసుకుని వెళ్తా తుంది పెందలాడే. రంగమ్మకి ఉదయం టిఫిన్ చేయ గానే ఆ టిఫిన్, మేం బాక్స్‌ల్లోకి సర్దుకోగా మిగిలిన అన్నం, కూరలు అన్నీ ఇచ్చేస్తుంది సువర్ణ.

కానీ ఆ టిఫిన్ రంగమ్మ తినదు. అది దాచి మనవల కోసం ఇంటికి పట్టుకుపోతుంది.

అక్కడే చిర్రెత్తుకొస్తుంది సువర్ణకి.

''నీకు పెడితే తినకుండా ఇంటికి పట్టుకుపోతావేంటి?'' అని కోప్పడుతుంది.

రాత్రి గంజన్నంలోకి నంచుకుందుకి ఏమైనా లేకుంటే ముద్ద దిగదు రంగమ్మకి. కానీ కోడలు గంజిలోకి ఉల్లిపాయ ముక్క తప్ప మరేమీ పెట్టదని వాపోతుంది సువర్ణ దగ్గర. రెండుమూడుసార్లు రంగమ్మ కోడల్ని పిలిచి మందలించింది సువర్ణ.

''ఎలాగవుతుందమ్మా! పనిలోకెళ్ళే మొగానికి, ఎదిగే పిల్లలకి నేసిన ఆ కూసింత కూర సరిపెట్టనేక సత్తన్నా. ఆల్లతోపాటు ఈ ముసల్దానికి కూడా తేవాలంటే నాకాడ ఏడొత్తుందమ్మా. మా అత్తతోపాటు నాను కూడా ఉల్లిపాయముక్కతోనే వణ్ణం తింటానమ్మా. ఆడాల్లం మనమే ఎట్టాగోట్టా సర్దుకుపోవాలి కదమ్మా!'' అంది రంగమ్మ కోడలు వినయంగా.

''అలాగంటే ఎలా! ఆ నలుగురు పిల్లలతోపాటుగా నీ అత్తని కూడా ఓ పిల్లనుకో. నలుగురి దాంట్లోంచి నాలుగు పిసళ్ళు తీసి దానికి పెట్టు. అప్పుడప్పుడు నేను కూడా ఏదో ఒకటి పెడుతూనేవున్నానుకదా'' అంది సువర్ణ సలహా చెప్తున్నట్లుగా.

''అలాగేనెండమ్మా'' అంటూ వెళ్లిపోయేది రంగమ్మ కోడలు.

మళ్ళీ షరా మామూలే.

అందుకే సువర్ణ వారానికోసారి దానికింత ఊరగాయ పెడుతూంటుంది. రంగమ్మ లేటు భరించలేక ఆమెని పని మానేయమని కేకలేస్తుంది సువర్ణ. కానీ ఆమె ఒక్క పూట పన్లోకి రాకపోయినా సువర్ణకి చెయ్యి విరుచుకున్నట్లుగా వుంటుంది.

నాకూ వెలితిగానే అనిపిస్తుంది నిజం చెప్పాలంటే.

పని మానేయమని సువర్ణ దెబ్బలాడుతుందిగానీ పని మానిపించదు. రంగమ్మ పని మానదు.

రంగమ్మ పేరుకి పనిమనిషైనా నాకు నా కన్నతల్లికన్నా ఎక్కువ. రంగమ్మకీ మాకూ విడదీయరాని వింత అనుబంధం ఉంది. అదేదో మీకు తెలియాలంటే ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్లడం తప్పనిసరి.

• • •

'మానవ సంబంధాలన్నీ వ్యాపార బంధాలే' అన్న అభిప్రాయానికి ఓటింగ్ పెట్టినప్పుడు ఆ అభిప్రాయం కరెక్టేనన్న మొదటి ఓటు వేసేది నేనే.

దానికి కారణం మా అమ్మ.

'అమ్మను మించిన దైవం' లేదంటారు. అది నిజమే కావచ్చు. బిడ్డలని కన్నాం కదా. వారు పూర్తిగా తమకే చెందాలి. వారిమీద సర్వాధికారాలు తమవే కావాలి అని ఏ తల్లిదండ్రులైనా భావిస్తే అది ముమ్మాటికీ స్వార్థపరత్వమే అంటాను నేను.

కనీ పెంచి పెద్ద చేసాం. వాళ్ళు మా మాట విని తీరా లంటే తప్పేమిటి? అంటారు కన్నవారు.

'మేం కనమన్నామా? పెంచమన్నామా? కోరిక తీర్చుకుందుకు ఏకమై మమ్మల్ని భూమ్మీద పడేసారు. అదేం పెద్ద గొప్ప విషయమా?' అంటారు బిడ్డలు. కన్నబిడ్డల నుంచి ఎంతో కొంత ఆశించడం తల్లిదండ్రుల తప్పుకాదు. కన్నవారి రుణం తీర్చుకోవలసిన బాధ్యత, కర్తవ్యం పిల్లలకే ఉంది.

కానీ పిల్లల సుఖానికి అడ్డుపడే విధంగా తల్లిదండ్రుల ప్రవర్తన ఉంటే అది సమర్థనీయం కాదన్న సంగతి నా విషయంలో రుజువైంది.

నాన్నగారు పోయాక అదే కంపెనీలో నాకు క్లర్కుగా ఉద్యోగం వచ్చింది. అమ్మకు పెన్షన్ వచ్చేది. నాన్నగారికి వచ్చిన పిఎఫ్, మిగిలిన డబ్బు పెట్టి చెల్లెలికి పెళ్లి చేసి ఘనంగా అత్తవారింటికి పంపాము. బాగా కష్టపడి ప్రమోషన్ టెస్టులన్నీ పాసయి ఆఫీసర్ స్థాయికి ఎదిగాను. ఆ టైమ్‌లోనే మా ఆఫీస్‌లో టైపిస్టుగా జాయినయ్యింది సువర్ణ. చూడముచ్చటైన రూపం, వినయం, విధేయత అన్నింటినీ కలబోసుకున్న ఆమె నా మనసులో చోటు చేసుకోవడానికి ఎంతో కాలం పట్టలేదు. సువర్ణకి తల్లిదండ్రులు లేరు. మేనమామ ఇంట పెరిగింది. ఈ ఊళ్ళో ఉద్యోగం రాగానే మేనమామగారిల్లు వదిలి వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో ఉండేది.

అమ్మతో నా ప్రేమ విషయం చెప్పగానే నావైపు అదోలా చూసింది. బహుశా తన ప్రమేయం లేకుండా నేనే నిర్ణయం తీసుకున్నందుకు కోపమేమో!

అయితే నా మాట కాదనేందుకేమీ కారణం ఏదీ లేకపోవడంమూలాన పెళ్లికి ఒప్పుకుంది అయిష్టంగానే. కట్నకానుకలు ఏమీలేవని గునుస్తూనే వుంది.

సువర్ణ మా ఇంట అడుగుపెట్టింది మొదలు తనలోని అసంతృప్తిని సువర్ణని సూటిపోటి మాటలాడ్డంద్వారా వ్యక్తం చేయడం ప్రారంభించింది అమ్మ. సువర్ణ మొదట్లో ఓపిగ్గా అమ్మ ధోరణిని సహించి ఊరుకునేది.

కానీ రానురాను అమ్మలోని ఆంతరికం విజృంభించి విశ్వరూపం చూపించసాగింది. దానితో విసిగిపోయిన సువర్ణ తిరగబడడం నేర్చుకుంది.

ఫలితం ఇంట్లో అశాంతి, ఇల్లు నరకతుల్యమైంది. సువర్ణ ఎంత బాగా సేవ చేసినా అమ్మకి నచ్చేదికాదు. ఎన్నిరకాలుగా అమ్మనెంత బాగాచూసినా ఆమె మీదున్న వ్యతిరేకత పోకపోవడంతో సువర్ణక్కూడా నోటి దురుసుతనం పెరిగిపోయింది.

ఆమె అలా ప్రవర్తించడంలో ఎంత ఔచిత్యం ఉందో గ్రహించిన నేను తటస్థంగా ఉండిపోయేవాడిని. దానితో అమ్మ ఆగ్రహించి 'పెళ్లానికి లొంగిపోయిన చవట' అని నామీద ముద్రవేసి మా చెల్లెలింటికి వెళ్లిపోయింది.

అప్పటికి సువర్ణ ఆరునెలల గర్భిణి. అమ్మకి ఆర్థికంగా లోటులేదు. అయినా నావంతు ధర్మంగా నేను నెలనెలా కొంత డబ్బిచ్చి చూసి వచ్చేవాడిని.

మా ఇంట్లో వున్నప్పుడు అమ్మకి ఏ పనీ చేయవలసిన అవసరం ఉండేదికాదు. ఎంత అలసిపోయి ఇల్లు చేరినా అంత చాకిరీ సువర్ణే చేసేది. మరీ ఆలస్యం అయినప్పుడు అమ్మ చేయవలసివస్తే సువర్ణని నానా మాటలు అనేది. టింగురంగా మని ఉద్యోగం చేసి వస్తే వండి వార్చడానికి నాకు ఓపిక లేదనేది.

చెల్లెలింటికి అమ్మ వెళ్లాక ఆమెకి పనిమనిషి అవసరం లేకుండా పోయింది. చెల్లెలుకూడా ఏదో చిన్న ఉద్యోగం చేసేది. అందువలన అమ్మకు అక్కడికి వెళ్ళాక చాకిరీ ఎక్కువైంది. పిల్లలని చూడ్డం, ఇంట్లో పనంతా ఒక్కర్తీ చేయడం మూలాన అమ్మ నీరసంగా తయారైంది.

కూతురు ఇష్టమైన వ్యక్తి కాబట్టి ఎంత శ్రమపడ్డా అమ్మకి అలుపు తెలిసేది కాదు. నచ్చని కోడలైన సువర్ణ ఎంతగా అమ్మకి చాకిరీ చేసి పెట్టినా ఆమెకి చిరాగ్గానే వుండేది. తన రక్తమైన కూతుర్ని, పరాయింటి పిల్ల అయిన సువర్ణని ఒకేలా చూడ్డానికి అమ్మ మనసు అంగీకరించలేదు. పాలలో కల్తీ, సరుకుల్లో కల్తీ, ఇలా రకరకాల కల్తీలు జరుగుతూ ఉన్నాయి. ఆప్యాయతలోనూ, మమతానుబంధాల్లోనూ కూడా కల్తీ జరుగుతున్న రోజులివి. కానీ ఆకాశమంత ఎత్తుకి ఎదిగిపోయిన అమ్మ ప్రేమలోనూ కల్తీ ఉందని నాకు మా అమ్మని చూసి అర్థమైంది.


నిండుచూలాలైన కోడల్ని వంటరిగాచేసి, కొడుకు ఏం అనుకుంటాడో, అతని మనసు ఎంతగా నొచ్చుకుంటుంటుందోనన్న విషయం కూడా విస్మరించి గడప దాటిన మా అమ్మలాంటి అమ్మ ఎక్కడైనా ఉంటుందంటారా?

తల్లిని తూలనాడ్డం తప్పని నాకు తెలుసు. అందుకే ఆమెను నేనెనాడూ పల్లెత్తు మాట అనలేదు. లక్కవంటి తల్లి, రాయివంటి బిడ్డ అన్నారు. కానీ అందుకు భిన్నంగా ప్రవర్తించిన నా తల్లిని నేనెనాడూ నిందించలేదు. ఇలా ఎందుకు చేశావని నిలదీయలేదు.

సువర్ణని అలాంటి స్థితిలో నిర్దాక్షిణ్యంగా వదిలేసి అమ్మ వెళ్లిపోయిన తరువాత రంగమ్మే మాకు పెద్ద దిక్కయింది. సువర్ణ కాపురానికి వచ్చే సరికి రంగమ్మ మా ఇంట్లో పని చేసేది.

సువర్ణ మేనమామ వచ్చి పురిటికి వాళ్లింటికి రమ్మని పిలిచినా నన్ను ఒంటరిగా విడిచి వెళ్లడానికి ఆమె అంగీకరించలేదు. రంగమ్మ అన్ని పనుల్లోనూ సువర్ణకి చేదోడువాదోడుగా ఉండేది. తొమ్మిదోనెల వచ్చాక కూడా సువర్ణ ఆఫీసుకు లీవ్ పెట్టలేదు డెలివరీ తరువాత అవసరమవుతుంది కదా అని. ఒక అర్ధరాత్రి సువర్ణకి నొప్పులు మొదలయ్యాయి. వెంటనే రంగమ్మ సహాయంతో ఆమెని ఆసుపత్రిలో చేర్చాను. సువర్ణ పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉండడంతో కాన్పు కష్టమై సిజేరియన్ చేయవలసి

## చెయ్యెత్తి పిలిచే లేడీ లిబర్టీ




అమెరికాకు న్యూయార్క్ ఎలాంటిదో ఆ నగరానికి లేడీ లిబర్టీ అలాంటిది. అమెరికా సందర్శకులకు న్యూయార్క్‌లో స్వాగతం చెప్పే స్టాట్యూ ఆఫ్ లిబర్టీని అమెరికన్లు 'ది లేడీ' అని వ్యవహరిస్తారు. కొత్త ప్రపంచానికి ఆమెను సరికొత్త ప్రతీకగా భావిస్తారు. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ ఫ్రాన్స్‌లో ఊపిరి పోసుకుంది. అమెరికన్‌లకు ఫ్రెంచ్‌వారి ఆత్మీయపూర్వకమైన కానుకగా అపురూపమైన రీతిలో తరలివచ్చింది. ఫ్రెడెరిక్ అగస్టే బర్త్‌లేడీ అద్భుత సృష్టి లిబర్టీ నూటయాభై ఒక్క అడుగుల ఎత్తున స్వేచ్ఛా జగతికి చేయెత్తి ఆహ్వానిస్తుంటుంది. ఈ నిరుపమానమైన శిల్పకళా చాతుర్యానికి ఇంజనీరింగ్ కౌశలం తోడై ఫ్రాన్స్ నుంచి అమెరికాకు ఆమెను తోడ్కొనివచ్చింది. ఈఫిల్ టవర్ నిర్మాత ఈఫిల్ తన ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని జోడించి 1884లో పారిస్ నుంచి న్యూయార్క్‌కు ఈ విగ్రహాన్ని తరలించారు. ఓడలోని ఈ భారీ విగ్రహాన్ని ఎక్కించడానికి రెండువందల పధ్నాలుగు క్రేన్స్‌ను వాడారట. 1886 అక్టోబర్ ఇరవై ఎనిమిదో తేదీన అమెరికాకు అప్పుడు అధ్యక్షుడుగా వున్న క్లేవ్‌లాండ్ ఫ్రెంచ్‌వారు తమకు అందించిన కానుకను లిబర్టీ ద్వీపం మీద ఆవిష్కరించారు. మన్‌హటన్ దక్షిణ తీరంలో ఇరవై నిముషాలు ప్రయాణం చేస్తే లిబర్టీ ద్వీపంలోని ఈ విగ్రహానికి చేరుకోవచ్చు.


## అతి తక్కువ అక్షరాలున్న భాష

ప్రపంచ భాషల్లోకెల్లా ఎక్కువ అక్షరాలున్నది కాంబోడియన్ భాష. ఇందులో మొత్తం 74 అక్షరాలున్నాయి. అతి తక్కువ అక్షరాలున్న భాష సాల్మన్ దీవుల్లో మాట్లాడే రటకాస్. ఈ భాషలో కేవలం పదకొండు అక్షరాలు మాత్రమే వున్నాయి.

\- రాధ



## న్యూకమర్స్



★ హీరోల కొడుకులందరూ సినిమా ఇండస్ట్రీలో ఎంటరయిపోయారు. 'మరి నేనేం తక్కువ?' అనుకున్నాడేమో మిధున్ చక్రవర్తి కొడుకు మిమో కూడా త్వరలో ఎంటర్ కానున్నాడు. దీనికి సంబంధించిన విషయాలన్నీ హృతిక్ దగ్గర నేర్చుకుంటున్నాడుట. వెల్‌కం చెప్పేద్దామా మరి!

## భగత్‌సింగ్ ఎవరు?

రాజ్‌కుమార్ సంతోషి తియ్యబోతున్న 'భగత్ సింగ్' సినిమా పెద్ద ఎత్తున రాబోతోంది. అయితే అతను సినిమాలో అందరినీ కొత్తవారిని పెట్టాలనుకున్నాడుట. కానీ ఇండస్ట్రీలో మాత్రం భగత్ సింగ్ పాత్ర నేను చేస్తానంటే నేను అని పోటీ పడుతున్నారుట. మరి చివరికి ఆ అదృష్టం ఎవరికి దక్కుతుందో చూడాలి!

-విరజ

వచ్చింది. ఆమె కండిషన్ చాలా క్రిటికల్‌గా ఉండడంతో మరో బిడ్డని కంటే ప్రమాదమని డాక్టర్లు నిర్ణయించి యుటరస్ కూడా తీసివేసారు.

ఆ పది పదిహేనురోజులూ రంగమ్మే సువర్ణని కంటికి రెప్పలా కాచింది. తల్లినీ, బిడ్డనీ సంరక్షించింది. తెలిసిన ఫ్రెండ్స్ క్యారేజీ సప్లయ్ చేసేవారు. అమ్మకి కబురు పంపడం నా కర్తవ్యమని తెలిసి ఆ పని చేసాను. ఒక్కసారి ముఖం కుడుపుకి చెల్లెలుతో కలిసి వచ్చి చూసి వెళ్ళిపోయింది.

నేను ఉండబట్టలేక అన్నా "సువర్ణని కాస్త కనిపెట్టుకుని వుండమని"

"ఎలారా శంకూ! చెల్లెలూ ఒక్కర్తీ ఇంట్లో అంత పని చేయలేదు. పనిమనిషి కూడా మానేసింది. నాకు ఉండడం కుదరదు" ముఖం గంటుపెట్టుకుని నిష్కర్షగా చెప్పేసింది.

మనస్సు చివుక్కుమని అనిపించినా నేను మాట్లాడలేదు మరి. సువర్ణమీద ప్రేమ లేకపోతే పోయే కన్నకొడుకు నోరు తెరిచి అడిగినందుకైనా ఆమె తన ధర్మాన్ని నిర్వర్తించలేదు. సువర్ణకే కన్నతల్లి బ్రతికి వుంటే ఆమె పరిస్థితి వేరుగా వుండేది. అటువంటి ఆపత్కర పరిస్థితుల్లో ఆదుకున్న రంగమ్మ నాకు మాతృసమానురాలు అయింది అందుకే. హాస్పిటల్ నుండి డిశ్చార్జయి సువర్ణ ఇంటికి వచ్చాక కూడా రంగమ్మే అంత చాకిరీ చేసేది చాలారోజులవరకు.

రంగమ్మని సువర్ణ దెబ్బలాడినా అదంతా పైపై పటాటోపమే. సువర్ణ కోపం తాటాకు మంట లాంటిది. చప్పున ఎగిసి అంతే తొందరగా చల్లారిపోతుంది. వారిద్దరి మధ్యా జరిగే చిన్న చిన్న వాగ్వివాదానికి నేను ప్రేక్షకుడిని మాత్రమే. అందుకే రంగమ్మకిగానీ, ఆమె కుటుంబానికిగానీ ఏ సహాయం కావాల్సి వచ్చినా సంశయించకుండా చేస్తాం మేమిద్దరం. ఈ విధంగా రంగమ్మ మా ఇంట్లో ఓ మెంబరులా అయిపోయింది.

• • •

రంగమ్మ యధావిధిగా మా ఇంటికి వచ్చి పని చేసుకుని పోతోంది.

ఓనాటి సాయంత్రం నేనూ, సువర్ణ ఆఫీసునుండి ఇంటికివచ్చాం. ప్రక్కింటి వాళ్ళింటికి తాళాలు తీసుకు రావడానికి వెళ్ళిన సువర్ణ వెంటనే గోడకు కొట్టిన బంతిలా పరుగెత్తుకొచ్చింది.

"ఏమండీ ఇది విన్నారా? మన రంగమ్మకి యాక్సిడెంట్ అయిందిట. దెబ్బలవీ బాగా తగిలాయిట. పెద్దాసుపత్రిలో చేర్చారుట." వగర్చుకుంటూ చెప్పింది బాధగా.

"అయ్యో అలాగా! పద. అయితే మనిద్దరం వెళ్ళి చూసొద్దాం" అన్నాను స్కూటర్ స్టార్ట్ చేస్తూ.

అప్పటికే స్కూల్ నుండి వచ్చి ప్రక్కింటి వాళ్ళ పిల్లలతో ఆడుకుంటున్న బాబిగాడిని జాగ్రత్తగా ఉండమని హెచ్చరించి నాతోపాటు బయలుదేరింది సువర్ణ. మేమిద్దరం వెళ్ళేసరికి రంగమ్మ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నన్ను చూడగానే రంగమ్మ కొడుకు సూరి గొల్లుమన్నాడు.

అతన్ని ఓదార్చాను. పెద్ద డాక్టర్‌తో మాట్లాడతానని చెప్పి ఊరడించాను.

"ప్రాణాలకేం ప్రమాదంలేదు. గాయాలు తీవ్రంగా తగిలాయి. మానడానికి రెండునెలల కాలం పట్టవచ్చు. ఆమెని జాగ్రత్తగా చూడాలి మరి. రెండురోజుల్లో ఇంటికి తీసుకువెళ్ళవచ్చు" అన్నాడు డాక్టర్.

సువర్ణ రంగమ్మ కోడలు దగ్గరకెళ్ళి స్వాంతన వచనాలు పలికింది. ధైర్యం చెప్పింది. నేను సూరి చేతుల్లో ఒక వెయ్యిరూపాయలు పెట్టి రంగమ్మని జాగ్రత్తగా చూడమని చెప్పాను. అప్పుడు సూరి అన్నాడు నాతో-

"బాబుగారూ! ముసల్దాన్ని ఏను ఒకటి గుద్దేసింది బాబూ! కానీ పాపం ఆడి తప్పేటేనేదు. ఆడు అర్సుకొడుతూనే వచ్చాడు. మా ముసల్దానికే బెమ్మ చెవుడు మూలాన ఇనబడలేదు. అందుకే ఆడు కేసెట్టద్దని తెగ బతిమలాడేత్తన్నాడు. మీరేటి సెయ్యమంటే నానదే సేత్తాను. మీరే సెప్పండి బాబూ!"

"అతనన్నది నిజమే సూరీ! కేసు పెడితే ఆ కోర్టుల చుట్టూ నువ్వు తిరగలేవు. వాళ్ళిచ్చిన నష్టపరిహారం నీకు కోర్టు ఖర్చులకీ, లాయర్ ఫీజులకి సరిపోతుంది. అందుకే నా మాట విని కేసు పెట్టకుండా అతనితో ఏదో విధంగా రాజీపడు" సలహా చెప్పాను నేను.

"అదంతా నాకేటి తెలుత్తాది బాబూ! రేపుతెల్లారీసరికి ఆడిని మీ ఇంటికి ఒట్టుకొత్తాను. మీరే ఏదో ఇదంగా బేరం కుదర్సండి" అన్నాడు సూరి ఎంతో వినయంగా.


ఆ మర్నాడుదయం సూరి ఆ వ్యాను డ్రైవర్‌ని మా ఇంటికి తీసుకువచ్చాడు. ఓనర్ కూడా అతనే.

దాదాపు ఒక గంటసేపు అతనితో మంతనాలయ్యాక తర్జనభర్జనలన్నీ పూర్తయినాక పదివేల రూపాయలను నష్టపరిహారంగా ఇవ్వడానికి ఒప్పుకున్నాడు వ్యాన్ ఓనర్.

ఒప్పందం ప్రకారం నా కళ్ళముందే సూరికి పదివేల రూపాయలను ఇచ్చాడు కూడా. ఇదంతా మా ఊరి పెద్దల ముందే జరిగింది. ఆ తరువాత నాకు నమస్కారం చేసి వెళ్ళిపోయాడు ఆ వ్యాన్ ఓనర్.

• • •

మరో రెండునెలలకిగానీ రంగమ్మకి పూర్తిగా నయం కాలేదు. అంతవరకూ ఇంటి పనితో సువర్ణే తంటాలు పడిందిగానీ ఇంకో పనిమనిషిని మాత్రం ఇంటి ఛాయలకు కూడా రానివ్వలేదు. రంగమ్మ పూర్తి ఆరోగ్యవంతురాలయ్యాక తిరిగి పనిలోకి రావడం మొదలుపెట్టింది. ఓ రోజు యధాప్రకారం ఆలస్యంగా పనికొచ్చింది.



సువర్ణ ఆమెను కసురుకుంటూ ''ఏం మళ్ళీ పాత కథేనా?'' అడిగింది కోపంగా.

అవునన్నట్లు తలాడించింది రంగమ్మ.

''ఏం రంగమ్మా! ఆ వ్యానసను చాలా డబ్బే ఇచ్చాడుగా. అందులో ఏమైనా మిగుల్చుకుని నీమట్టుకు నువ్వు కూర, నార కొనుక్కోవచ్చుకదా'' అంది సువర్ణ.

''అందులో ఏం మిగల్నేదమ్మా!'' నెమ్మదిగా సమాధానమిచ్చింది రంగమ్మ.

''అయితే అంత సొమ్మూ వైద్యానికే అయిపోయిందా?'' జాలిగా అడిగింది సువర్ణ.

''లేదమ్మా! బాబు ఇచ్చిన వెయ్యిరూపాయలతో కలిపి మొత్తం నా మందులకి మూడేలు అయిందమ్మా. ఈ రెణ్ణెల్లు నా తిండి తిప్పలకి మరో ఎయ్యి అయిందమ్మా!''

''మరి మిగిలిన ఏడువేలు ఏమయ్యాయి?'' విరాగ్గా ప్రశ్నించింది సువర్ణ.

''మరి...మరి... పెళ్లయిన కాడ్నించి నా కూతురికి ఏ ఒక్క పండక్కీ చీర కాదు గందా కనీసం జాకెట్టు ముక్కయినా ఎట్టనేకపోయాను. పాపం ఆడు మాత్తరం ఏడనుంచి తెత్తాడు. అందుకే ఓ ఎయ్యి రూపాయలు దానికి పసుపు కుంకాల కింద ఇచ్చేసినానమ్మా!'' రంగమ్మ చెప్పింది.

''మరి మిగిలిన సొమ్ము...!''

''ఇంకో ఎయ్యితో నా కోడలికి మూడ్నాలెట్టి సెవిదిద్దులు కొన్నానమ్మా. మిగిలిన అయిదేలలో నాలుగేలు నా నలుగురి మనవల పేర్న అయ్యేయ్యే పత్తరాలంట, అయిదేల్లకి రెట్టింపవుతుందని, ఆ పోట్టుమాట్టర్‌గారు సెప్పారు. ఆ పత్తరాలు కొనిపించినానమ్మా. మిగిలిన ఏయి ఇంట్లో అవసరాలకే కరుసయిపోనాది'' మొత్తం వివరించి చెప్పింది రంగమ్మ.

''నీ కోడలు, మనవలుకూడా నిన్ను బాగా చూడరని నా దగ్గర గోలపెడ్తావుకదా. నీకు దాచుకోకుండా ఆ డబ్బంతా వాళ్ళకి ధారపోశావేం!'' సువర్ణ స్వరంలో కోపం బుసలుకొడుతోంది.

ఒక్కక్షణం రంగమ్మ గొంతు వినబడలేదు నాకు.

కాస్సేపు మౌనం తరువాత అంటోంది రంగమ్మ.

''ఎందుకు సూడ్డేదమ్మా! నాకు దెబ్బలు తగిలి ఆసుపత్రిలో ఉంటే శానా జాగరతగా సూసింది. ఇంటికొచ్చినాక కూడా సంటిపిల్లలకి సేసినట్లుగా నాకు సాకిరీ చేసింది'' ఉన్నట్టుండి కోడల్ని వెనకేసుకొచ్చిన రంగమ్మని చూసి సువర్ణకి చిర్రెత్తుకొచ్చింది.

''ఎందుకే పిచ్చిదానా! ఇంకా కోడల్ని సమర్థిస్తావు. నీకు కడుపునిండా తిండి కూడా పెట్టదని ఏడుస్తావు కదా. నీ డబ్బులు నీ సుఖం కోసం దాచుకోక అందరికీ పంచిచ్చి మళ్ళీ మొదటికే వచ్చావు. నీ బుర్రెంత పని చేయలేదే'' చీవాట్లు పెడుతున్నట్లుగా అంది సువర్ణ.

''నేను తల్లీ! బుర్ర పన్జేసే ఆ పని సేశాను. లేనిదీ అది మాత్రం ఏడనుండి తెచ్చి ఎడతాదిసెప్పు. నాతో పాటు అదికూడా పట్టి గంజినీళ్ళే తాగుద్ది. ఏదో ముసిల్దాన్ని కాబట్టే నా నాలుక పీకి నంజుకుందికి కావాలని అడుగుతాను. నా కూతురైనా నన్నింత బాగా సూసుండదమ్మా. అలా సేసిందీ రెణ్ణెల్లు నా కింద. రెండ్రోజులకోపాలి కుసింత నీసు తెచ్చి తన పిల్లలక్కూడా వేయకుండా నాకే ఒండిపెట్టేది. నా కోసం కూలి నాలి మానుకుని పడిగాపులు కాసింది.

పెళ్లయిన కాడ్నుంచీ అదీ గూడా ఏటీ సుకపడ్డేదు. అందుకే నాకే జాలేసి ఆ సెవిదుద్దులు సేపించాను. అందరూ ఆడగుంటలేగదమ్మా అల్ల పెల్లిల్లకి ఏదో ఇదంతా ఉపయోగపడుద్దని ఆ పత్తరాలు కొనిపించాను. నా కోడలు సిన్నపిల్ల. ఏదైనా తప్పు సేత్తే నా కడుపులో దాసుకోవాలిగానీ ఈది పెడితే ఎట్టాగమ్మా'' గద్గద స్వరంతో చెప్పింది రంగమ్మ.

వింటున్న నేను అలా ఉండిపోయాను నిశ్చలంగా.

''నువ్వు చాలా మంచిదానివి రంగమ్మా. కోడల్ని కూడా కూతురిలా చూసుకోవడం గొప్పతనమే మరి. అత్తలోనూ అమ్మ వుంటుందని నువ్వు నిరూపించావు'' గుండె లోతుల్లోంచి రంగమ్మని అభినందించింది సువర్ణ.

నిజమే తల్లి మనసు ఎంతో ఉన్నతమైనది. 'అత్తా ఒకింటి కోడలే' అన్న నానుడిని మరచిపోయి కాపురానికొచ్చిన కోడల్ని ఏదో విధంగా కాల్చుకు తినాలని చూస్తారు ఎంతోమంది అత్తలు.

అంతెందుకు, అమ్మ విషయమే తీసుకుంటే సువర్ణ అన్నివిధాలా యోగ్యురాలైనా ఆర్థికంగా, తనకేలోటూ లేకపోయినా కేవలం సువర్ణని కట్నం లేకుండా పెళ్లి చేసుకున్నానన్న అక్కసుకొద్దీ ఆమెనెన్నో ఇక్కట్లకు గురి చేసి నిండుచూలాలైన ఆమెను నిర్దయగా వదిలిపెట్టి కూతురింటికి పరుగెత్తింది.

కానీ రంగమ్మ, కోడలు తనని బాగా చూడదన్న నిజం తెలిసినా ఆమెలోని చెడునేకాక మంచితనాన్ని కూడా గ్రహించి కన్నతల్లిలా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నది రంగమ్మ.

ఇద్దరిలో ఎంత తేడా? ఇద్దరి అభిప్రాయాల్లో ఎంతటి అంతరం? మా అమ్మంటే కాస్తో కూస్తో చదువుకుంది. కానీ రంగమ్మ? రంగమ్మేం చదువుకుంది?

పొట్ట పొడిస్తే అక్షరం ముక్కరాని రంగమ్మలో ఎల్లలు లేని సంస్కారం? అవధుల్లేని అనురాగం!

కోడల్ని కూతురిలా చూసుకోవాలంటే ఎంతో హృదయ వైశాల్యం కావాలి? ఆ సంపద రంగమ్మకు పుష్కలంగా ఉంది. చాలారోజుల తరువాత కల్తీలేని కన్నతల్లి ప్రేమను కనులారా వీక్షించిన కన్నులు చెమర్చాయి ఆనందంతో.

రంగమ్మ మహోన్నత సంస్కారానికి మనసులోనే అభివందనం చేసుకున్నాను. విలువ కట్టలేని వాత్సల్యం పొంగి పొరలుతున్న రంగమ్మ ఒక దేవతలా అనిపించింది నా కన్నులకు.

★




## దైవం



''లతా! నీకు నీ వారు దైవంతో సమానం అంటున్నావుకదా! మరి మీవారెప్పుడూ కనబడరే?'' అడిగింది రాధ.

''దైవం కనబడడు కదా! అందుకని మావారిని ఇంట్లో వుంచి తలుపేసి నేనే బయట పనులు చూసుకుంటాను'' చెప్పింది లత.

**-దేవనకొండ జ్యోత్స్నసురేష్** (కర్నూలు)

## సమస్య

''ఎదురింటి ముగ్గురమ్మాయిల్లో ఎవరిని ప్రేమించాలో సమస్యగా వుంది రామూ!''

''ఇందులో ప్రాబ్లం ఏముంది? వారిలో ఎవరు బావుంటే వాళ్ళను ప్రేమించు'' సలహా చెప్పాడు సోము.

''వాళ్ళు కవలలు. అదేరా నా సమస్య!''

**-కలవకుంట్ల గురునాథపిళ్లై** (మదనపల్లె)

## కర్ర

''మన తెలుగు మాష్టారు పశువుల్ని కాసేవాడిలా ఏ క్లాసుకి వెళ్లినా కర్ర పట్టుకునే వెడతాడు'' రాజుతో అన్నాడు గోపి. విద్యార్థుల వెనక వస్తున్న తెలుగు మాష్టారు ''అవున్రా! మీలాంటి పశువుల్ని కాయడానికి ఎప్పుడూ చేతిలో కర్ర ఉండాలికదా!'' అన్నారు వాళ్ళవైపు సీరియస్‌గా చూస్తూ.

## బ్లూఫిల్మ్

''సార్! వీళ్ళు బ్లూఫిల్మ్ చూస్తూ ఉండగా పట్టుకుని తీసుకొచ్చాం సార్!'' నలుగురు యువకుల్ని ఎస్ఐకి అప్పగిస్తూ చెప్పారు కానిస్టేబుల్స్.

''మేము చూసింది బ్లూఫిల్మ్ కాదు సార్! ఈమధ్యన వస్తున్న తెలుగుసినిమా పాటల ఆల్బమ్. కావాలంటే మీరే చూడండి'' ఆ పాటల సిడిని ఇన్‌స్పెక్టర్‌కి ఇచ్చాడో కుర్రాడు.

**-తమదాల శేషగిరి** (తుని)